Vol. XVI
No 4



5th July, 1958
(Saturday)

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers



CONTENTS

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

DEBATES

[Part II—Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

Sixtyfifth Day of the Sixth Session of
the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 5th July 1958.

The House met at Half Past Eight of the Clock.

[*MR. SPEAKER IN THE CHAIR*]

QUESTIONS AND ANSWERS

(See Part I)

Business of the house

Mr. Speaker: As Speaker I had to give a ruling with regard to my jurisdiction over this House, buildings, compound etc., in respect of the persons over whom I had jurisdiction. But unfortunately the "U. P. I" or "The Daily News" has treated it very crudely. "A Master of all he surveyed" అని వ్రాశారు. This is rather ridiculous. It is not a serious heading, but it is a serious matter. The jurisdiction of the Speaker had to be defined by me, and I defined it. So it is wrong to say 'Master of all he surveyed'. Therefore I want them to be more careful — "U. P. I." or "The Daily" News.

(Pause)

మిస్టర్ స్పీకర్:- ఈ Rules కు ఏమైనా amendments వచ్చినవా ?

రెవిన్యూమంత్రి (శ్రీ కె. వెంకటరావు):- ఏమీ రాలేదండి.

మిస్టర్ స్పీకర్:- రాకపోతే పోనివ్వండి. 74 వ రూలు క్రింద రామకృష్ణ రాజుగారు మంత్రులను అడిగారు అనుకుంటాము.

శ్రీ కె. వెంకటరావు:- ఆయన నన్ను 74 వ రూలు క్రింద ఏమీ అడగలేదు. ఏదో Short notice question ఒకటి ఇచ్చారు. అవి answer చేస్తాను అని అన్నాను. దానిని ఆఖరు రోజున answer చేస్తానని చెబితే, అట్లాకాదు. ఇంకా ముందుగానే కావాలని అంటున్నారు బహుశః వారు వారి గ్రామమునకు వెళ్లాలని కాబోలు తొందరగా answer చేయమని అంటున్నారు

మిస్టర్ స్పీకర్ - అలాగైతే సరే.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వడమలపేట):- ఆ ప్రశ్న వేసింది వెంకటరావుగారిని కాదు, Chief Minister గారిని.

ముఖ్యమంత్రి (శ్రీ యన్. సంజీవరెడ్డి):- అది ఇప్పుడే నాకు చేరింది. దానిని ఇంకా చూడనేలేదు.

మిస్టర్ స్పీకర్:- మనము 8 వ తేదీవరకే ఉంటాము. ఆ రోజున ఆ ప్రశ్న వేయండి చెబుతారు. 74 వ రూలు క్రింద రెండో మూడో నోటీసులు వచ్చినట్లుగా నాకు జ్ఞాపకము. ఎనిమిదవ తేదీన యీ సభ ముగిసేటట్లుగా కనబడుతున్నది.

శ్రీ యన్. సంజీవరెడ్డి - రామకృష్ణరాజుగారి ప్రశ్నకు జవాబు ఇవ్వటానికి నాకేమి యిబ్బందికాదు. దానిని రేపే యివ్వగలను. అయినా ఆ subject ఏమిటోకూడ నాకు తెలియదు.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు:- మా జిల్లాలో ఒక గ్రామము అంతా కాలిపోయింది. దానిని గురించి ప్రభుత్వంవారు ఏమి చేయదలచారు అని అడిగాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి:- ఆ గ్రామము యావత్తు కాలిపోయినమాట నిజమే. ఆ విషయములో ప్రభుత్వం చర్య తీసుకుంటున్నది. నిన్న సాయంకాలమే పండిట్ నెహ్రూగారి వద్దనుంచి అయిదు వేల రూపాయలకు చెక్కు Relief fund నుంచి ఇవ్వమని వచ్చింది. అంతవరకు సహాయము చేయాలని అనుకుంటున్నాము. అంతకంటే నేను చెప్పగలిగింది ఏమీలేదు. ఆ అయిదువేల రూపాయలు కూడ జిల్లా కలెక్టరుద్వారా ఖర్చుచేయటానికి ఉత్తరువులు పంపిస్తున్నాము.

మిస్టర్ స్పీకరు:- అంతా ఆ గ్రామానికేనా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి:- అంతా ఆ గ్రామానికేననుకుంటాను. అనంతశయనం అయ్యంగారికి వ్రాశారట. బహుశః మీరు వారికి వ్రాసిఉంటారు. అయిదు వేలు మాత్రం వచ్చింది. దానితో వారు తృప్తిపడుతారని అనుకుంటాను.

శ్రీ ఆర్. బి రామకృష్ణరాజు - ఇంకా ఎక్కువగ ఇస్తే సంతోషిస్తాము. పోనీయండి. అంతవరకైనా మాకు తృప్తియే. అయినను సంజీవరెడ్డిగారు దాని విషయములో త్వరలో కలెక్టరుకు ఉత్తరువులు పంపిస్తే సంతోషిస్తాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి:- బహుశః రామకృష్ణరాజుగారు వారి గ్రామము చేరేలోపలనే ఆ ఆర్డరు తప్పకుండా చేరేటట్లుగా చేస్తాను.

Consideration of Amendments made to Rules framed under Section 44 (2) (b) of the Madras Estates Abolition and Convertion into Ryotwari Act 1948.

Mr. Speaker :- Now the Revenue Minister will proceed.

శ్రీ కె. వెంకటరావు:- అధ్యక్షా, ఈ దరిమిలా యీనాములను గురించి మీముందు ఈ రూలును amend చేయటానికి పెట్టడమైంది. దీని విషయములో ఆ రోజుననే నేను మీతో మనవిచేశాను. కర్నూలు కేసులో Supreme Court Judgment వచ్చింది. దాన్నిబట్టి ముందు ఈ రూలును మార్చవలసిన ఆవశ్యకత ఏర్పడినందున, యీ రూలును ఇప్పుడు amend చేయడము గురించి నేను మీకు మనవి చేస్తున్నాను. దీనికి amendments ఏమీరాలేదు. అందువల్ల దీనిని ఇప్పుడే pass చేస్తే బాగాఉంటుంది.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు:- అధ్యక్షా, దీనిని గురించి నేను amendment ఇవ్వాలని అనుకున్నాను గాని, amendment ఇస్తే ఏమీ ప్రయోజనము ఉండదు. Amendment ఇస్తే, అది నెగ్గే అవకాశములేదు గనుక ఇవ్వలేదు. ఒక వేళ ఇచ్చినను అది చివరికి నేను withdraw చేసుకోవడమో, లేకపోతే press చేసే టట్లైతే, దానిని ఓటుకుపెట్టితే ఓడిపోవడమో తప్ప మరేమి ఉండదు. అంతవరకు పోయే బదులు యీ రూలులోఉన్న లోపాలను గురించి ప్రభుత్వానికి నేను మనవి చేస్తే, దీనినిగురించి ప్రభుత్వమువారే బాగా ఆలోచించి సరియైన amendment తీసుకునిరావడమో, లేకపోతే వేరే రూలు తీసుకుని రావడమో జరిగితే మంచిది. అందువల్ల ప్రభుత్వమువారే ఈ విషయమును గురించి బాగా ఆలోచించి తగు చర్య తీసుకుంటే మంచిది. దీనివిషయములో నేను కొన్ని విషయములు మనవి చేయదలచుకున్నాను.

Rule 2 (1) క్రింద Proviso లో

"Provided that the compensation payable in respect of a darimila inam shall be determined with refernece to the ryotwari income of the darmila inam as included in the ryotwari demand of the estate, in calculating the basic annual sum of the estate, as a whole, less the jodi or kattubadi or other amount, if any, of a like nature, payable by the holder of that darmila inam to the principal landholder, and that the compensation deposited for the estate as a whole, shall be apportioned by the tribunal among the darmila inamdars and the principal landholders in the ratio in which the net income of each darmila inamdar and the net income of the principal landholder stand."
అని ఉన్నది.

ఇందులో ఒక పెద్ద లోపము ఉన్నది దరిమిలా యీనాందార్లకు చాల పెద్ద అన్యాయము జరుగుతున్నది. ఇందులో ఉన్న అభిప్రాయము ఏమిటంటే, ఒక Estate village ఉన్నది అనుకోండి. ఆ గ్రామములో Survey and Settlement జరగక ముందు, Rent Reduction settle చేయకముందు రెండు వేల రూపాయలు ఆదాయము వస్తూండేది అనుకుందాము. ఇది ఉదాహరణగా చెబుతున్నాను. ఈ రెండు వేల రూపాయలలో 200 రూపాయలు దరిమిలా ఇనాందారుకు ఆదాయము రూపములో వస్తూఉంటుంది. ఆ ఇనాందారు యీ రెండు వందలలో నుంచి 40 రూపాయల వరకు Principle Land Holder కు Jodi క్రింద చెల్లించుతూవచ్చాడు. కాబట్టి ఆ రెండు వందల రూపాయలు ఆదాయము దరిమిలా యీనాందారుకు వస్తే, అందులోనుంచి 40 రూపాయలు Jodi క్రింద చెల్లిస్తే, యిక అతనికి మిగిలేది 160 రూపాయలే. అది మాత్రము పుచ్చుకుంటూ వచ్చే వాడు. కాని ఈ చట్టమువల్ల వచ్చిన యిబ్బంది ఏమిటంటే, రెండు వేల రూపాయలు Settle చేసినప్పుడు ఒక వెయ్యి రూపాయలే అవుతుంది. అనేక సందర్భాలలో ఇంకా తగ్గిపోవచ్చు కూడ. దానివల్ల సగము అయిందని అనుకుందాము. రెండు వేలు అనేది వెయ్యి రూపాయలు అయితే రెండు వందల రూపాయలకు నూరు రూపాయలే అవుతుంది అయిన Basic annual sum అనేది మరల లెక్క వేస్తారు అందులోనుంచి శిస్తు తీసి వేస్తారు. అంటే Agriculture వగైరాలకు తీసివేస్తారు. ఇవి అన్నీ తీసి వేసిన తరువాత జరిగేది ఏమిటంటే, నాకు తెలిసినంతమటుకు చిట్ట చివరకుచూస్తే Settlement ద్వారా వెయ్యి రూపాయలు అయితే, Basic

Annual Sum ½ మాత్రమే. అనగా 250 రూపాయలు అవుతుందన్నమాట కాబట్టి Basic Annual Sum 250 రూపాయలు అయితే, దానిమీద compen-sation యిస్తారు ఈ 250 రూపాయలు Basic Annual Sum అయితే, 200 రూపాయలు వస్తున్నటువంటి ఇనాందారుకు 25 రూపాయలే అవుతుంది ఇది, అది చేరి మొత్తము 225 రూపాయలు Principal Land Holder కు వస్తుంది. ఇప్పుడు ఈ 25 రూపాయలు Basic Annual Sum అయినప్పుడు, అతను ఎట్లా యివ్వగలడు ?

"Less the Jodi" అని చెప్పినప్పుడు 25 రూపాయలు బేసిక్ యాన్యుయల్ సమ్ వస్తూ ఉంటే ఆయన యివ్వవలసిన జోడీ 40 రూపాయలు, ఆ 40 రూపాయలు అట్లనే యివ్వాలి. కాబట్టి 25 రూపాయల ఇన్‌కమ్‌లో 40 రూపాయలు యిచ్చేస్తే యింకేమి మిగులుతుందో గవర్నమెంటు వారే విచారించాలి. ఒకవేళ 40 కాదు 10 అనుకోండి, 15 అనుకోండి, 25 అనుకోండి. ఏదైనా సరే అతనికి వచ్చే వరుంబడి తగ్గిపోతోందేగాని ఆయనకు యివ్వవలసిన జోడి మాత్రం అట్లనే ఉన్నది. నా అనుభవంలో నాకు చాల మంది దరిమిలా ఈనాందారులు తెలుసు. చాల మందికి ఏమి రాదు. సున్నకు సున్న, హళ్లికి హళ్లి. దరిమిలా ఈనాందారులు దణ్ణంపెట్టి పోవలసిందే. దరిమిలా ఈనాందారున్నూ, ప్రిన్సిపల్ లాండ్ హోల్డర్‌న్నూ ఏ విధంగా పంచుకోవలసింది Act లో లేదు. మంత్రి గారు ఆ విషయం గమనించవలసి ఉన్నది. రెండవది, దరిమిలా ఈనాందారు తాను యిచ్చే జోడి తగ్గవలెను అనేటటువంటి సెక్షన్ కూడా Act లో లేదు. ఎస్టేట్ మొత్తానికి ఒకే విధంగా compensation ను తీర్మానం చేయవలసింది అని సెక్షన్ 25 క్రింద ఉన్నది గాని దరిమిలా ఈనాందారు యిచ్చేటటువంటి జోడి తగ్గించమని గాని, లేక దరిమిలా ఈనాందారున్నూ ప్రిన్సిపల్ ల్యాండ్ హోల్డర్‌న్నూ ఫలానా రూల్సు ప్రకారం పంచుకోవాలని గాని సెక్షన్‌లో లేదు. అయితే ఆ ప్రకారం రూల్సు చేయవచ్చు. సాధ్యమయితే రూల్సులో దరిమిలా ఈనాందారు ఇన్‌కం తగ్గకుండా ఉండే ప్రకారంగా గాని లేక ఆయన యివ్వవలసిన జోడి కూడా ఆ ప్రకారం తగ్గవలసిందని గాని రూల్సులో ఒక ప్రొవిజన్ చేసి ఈనాందారులకు లాభదాయకంగా ఉండేటట్లుగా గవర్నమెంటువారు చేయవలెనని కోరుతున్నాను. బేసిక్ యాన్యుయల్ సమ్ అట్లాగే ఉంచవచ్చు. ఎస్టేటు మొత్తానికి కాంపెన్‌సేషన్ యివ్వవచ్చు. కాని దరిమిలా ఈనాందారున్నూ, ప్రొప్రయిటరున్నూ పంచుకొనేటప్పుడు మాత్రం గవర్నమెంటువారు రూల్సు క్రింద ఏదైన ఒక రూలు చేసి వారికి కొంచెము న్యాయం కలిగేటట్లు చేస్తే బాగా ఉంటుంది. అనేకమంది ఈనాందార్లు ఉన్నారు. చాల బీదవారు. ఏదో వంద, రెండు వందలు

తీసుకుని కాలం గడుపుకుంటూ ఉండేవారు. వారందరికి ఈ రూల్సు ప్రకారం ఏ విధమైన న్యాయము జరుగదు

మంత్రిగారు ఇంకొకటి చెప్పవచ్చు కర్పూర్ విషయంలో సుప్రీం కోర్టు జడ్జిమెంటు ఉన్నది కాబట్టి దానిని మినహాయించి మేము పోవడానికి వీలు లేదు అని చెప్పవచ్చు. ఎస్టేట్ మొత్తానికి చేసేటటువంటి కాంపెన్సేషన్‌లో దరిమిలా ఈనాము భూములు కూడా చేరవలసి ఉన్నది, అని కరిపూర్ జడ్జిమెంటులో ఉన్నది. దానికేమీ ఆక్షేపణ లేదు. దరిమిలా ఈనాందారున్నూ ప్రొప్రయిటరున్నూ పంచుకొనేటప్పుడు దానిలో తనకు కావలసిన భాగం తీసుకోవలసి ఉన్నది అని మాత్రం ఉన్నది గాని, ఫలాన రూల్సు ప్రకారం తీసుకోవాలని లేదు. కరిపూరు జడ్జిమెంట్‌ను కూడా ఇప్పుడున్న Act ప్రకారం చేశారు Act ను సవరించుకొని రూల్సు సవరించుకొని చేసుకుంటే కరిపూర్ జడ్జిమెంటు అడ్డం రాదు. ఈ విషయాలన్నీ మంత్రిగారు దీర్ఘంగా ఆలోచించాలి. ఒకరు, యిద్దరు కాదు గ్రామానికి నలుగురు అయిదుగురు చొప్పున స్టేట్ మొత్తానికి అనేకమంది దరిమిలా ఈనాందారులున్నారు. అంతా ఏదో పది, ఇరవై, వంద, యాభై వచ్చేటటువంటి వారే. వారందరూ ఒక్క దమ్మిడీ కూడా గిట్టకుండా చాలా బాధ పడిపోతారు. కాబట్టి మంత్రిగారు నాయొక్క సూచనను అనుసరించి వేరే బిల్లు తెచ్చినా సరే లేక ఇది పాస్ అయినాకూడా త్వరలోనే దానికి సరైనటువంటి అమెండ్‌మెంటు తెప్పించి వారికి అనుకూలం చేస్తే బాగుంటుందని నేను వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు : దరిమిలా ఈనాందారుల హక్కును గురించి 192)వ సంవత్సరంలోనే ప్రీవికౌన్సిల్ జడ్జిమెంటు చెప్పారు. 1802 వ సంవత్సరంలో ఎస్టేట్స్‌లో ఈ ప్రాపర్టి చేరి ఉన్నది కనుక దీనికి వేరే ప్రత్యేకమైనటువంటి స్టేటస్ ఏమి లేదని, దరిమిలా ఈనాందారు అనేది incongruous అని ఒక నిర్ణయం జరిగింది. అందువల్లనే మొట్టమొదట కరిపూర్ కేసులో మద్రాసు హైకోర్టు చెప్పినటువంటి జడ్జిమెంటు వేలిడ్ (valid) కాదని సుప్రీమ్ కోర్టు తీర్పు చెప్పడానికి కారణం అయినది. ఈ పంపకం విషయంలో దరిమిలా ఈనాందారుకు అన్యాయం జరుగుతోందని, అటువంటి వాళ్లు చాలామంది ఉన్నారని రామకృష్ణ రాజుగారు చెపుతున్నారు. వారికి స్పెషల్ ప్రివిలేజ్ క్రియేట్ చేస్తే మెయిన్ ఎస్టేటుదారికేమీ ఉండదు. రెండవ విషయం కూడా మనం ఆలోచించాలి. వారికి మనం యిచ్చేటటువంటి కాంపెన్సేషనే చాల హెచ్చులేదనే వాదన ఒక ప్రక్కన ఉన్నది. బేసిక్ యాన్యుయల్ సమ్ రెడ్యూస్డ్ రెంట్‌లో

నుంచి $\frac{1}{3}$ వంతు వాటా యివ్వాలి. $\frac{1}{3}$ కి మించినటువంటి ప్రపోర్షన్‌లో కనుక దరిమిలా ఈనాందారులకు యివ్వడం మొదలు పెట్టినట్లయితే $\frac{1}{3}$ వంతు వారికే పోతుంది. అందుచేత యిద్దరి మధ్యన డిస్‌క్రిమినేట్ చేయడం కష్టం. వచ్చినటువంటి మొత్తం ఒకే సిద్ధాంతం మీద పంచుకోవలసినటువంటి ఏర్పాటు కలిగించి కనుక యింకో రకంగా దీనిని మార్పు చేసినట్లయితే ఇప్పుడు జరుగుతున్నటువంటి వ్యవహారంలో యింకా కొంచెం అన్యాయం ఒకరి కోసం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది కనుక ఈ రకంగా నిర్ణయం జరిగిందని తమకు మనవి చేస్తున్నాను.

Mr. Speaker: Copy of the amendments made to the rules framed under Section 44 (2) (b) of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act 1948 (Madras Act XXVI of 1948), and also the new rules framed under Section 44 (2) (a) of the Act, were laid on the Table of the House. No question of voting arises. According to the rules, a copy of every rule made under sub-section (2) of the Section shall, as soon as may be, after it has been made, be laid on the Table of the House. So, I need not put this to the vote of the House. If the Minister or Members of the House want to say anything, of course, they may speak.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : జోడీ తగ్గించే విషయం Act లో లేదు. రూలులో పెట్టారు. దానినైనా గవర్నమెంటు వారు consider చేయాలి.

శ్రీ తె. వెంకటరావు : అదిచేస్తే అసలు ఎస్టేటుదారుకు ఏమీ ఉండదు. He will become an insolvent instead of this gentleman.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : Exaggerate చేస్తున్నారండి. దరిమిలా ఈనాందారుకు వచ్చేదే స్వల్పం. వారికి యిచ్చేదే చాలా కొంచం. దానిని గమనించాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఒక పది రూపాయిలు తగ్గించేస్తే ప్రిన్సిపల్ ల్యాండ్ హోల్డర్‌కు ఏమి తగ్గిపోతుంది? వందో, రెండు వందలో పోతుంది గాని విశేషం పోదు.

Mr. Speaker: We now pass on to the next item.

The Madras Revenue Summonses (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958.

Sri K. Venkata Rao: Sir, I beg to move that the Madras Revenue Summonses (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a first time.

Mr. Speaker: Motion moved.

శ్రీ కె. వెంకటరావు : ఈ బిల్లు ఆంధ్రరాష్ట్రమును తెలంగాణాను రెండింటిని సమన్వయం చేయడంకోసం ఉద్దేశించబడింది. ఈ సందర్భంలో సరైనటువంటి మార్పు ఒక్కటే దీనిలో చేయడం తటస్థించింది. ఇప్పుడు రెవెన్యూ ఆఫీసర్స్‌కు ప్రొడక్షన్ ఆఫ్ డాక్యుమెంట్స్‌కే సమన్ చేసేటటువంటి హక్కు ఉన్నది. ఈ Summonses Act 1869 వ సంవత్సరంలో మద్రాసులో పాస్ అయినది, Hyderabad Land Revenue Act లో సెక్షన్ 146 మొదలుకొని 148 వరకు ఇదే విషయాన్ని గురించి చేస్తున్నాయి అందుచేత దీనిని ప్రత్యేక చట్టం క్రింది తీసుకురావలసిన ఆవశ్యకత ఉన్నది Hyderabad Land Revenue Act లో 146 మొదలు 148 వరకు ఉన్నటువంటి సెక్షన్స్ తీసేసి, ఈ రెండింటిని కలిపి ఈ శాసనం చేయడం జరుగుతోంది. దీనివలన క్రొత్తగా కలిగినటువంటి హక్కు ఏమిటంటే, 'Power is taken to summon articles' అనేది ఇంతవరకు మనిషిని డాక్యుమెంట్స్‌ను మాత్రమే సమన్వయం చేయడం జరుగుతోంది. ఒక పోరంబోకు ల్యాండులో ఒక తాడిచెట్టు కొట్టేశాడు అనుకోండి మనిషిని పిలువవచ్చు. ఆయనకు హక్కు ఉన్న డాక్యుమెంటును చూపించవచ్చు. కాని కట్ చేసిన wood ను తీసుకురావడానికి తగిన అధికారం లేకుండా ఉన్నదని గ్రహించబడింది. అందువల్ల ఆ article నుకూడా సమన్ చేసేటటువంటి హక్కును దీనిక్రింద మనం తీసుకుంటున్నాం. ఇదివరకు మద్రాసు ఏక్టులో జిల్లాలోనే summon issue చేయడానికి అధికారం ఉంది. జిల్లాబైట కనుక మనిషి ఉండేటట్లయితే లేక ఒక జిల్లాలో కాపురం ఉండి యింకో జిల్లాలో ఆస్థి ఉన్నట్లయితే వారికి summon issue చేసేటటువంటి అధికారంలేదు. Hyderabad Act లో అటువంటి అధికారం ఉన్నది. ఏమీ restriction లేదు. దానిని యిప్పుడు దీనిలోకి తీసుకుంటున్నాం. ఎంతవరకు summons యివ్వాలి అనేటటువంటి విషయాన్నిగురించి కూడా కొంత ఉన్నది Civil Procedure Code లో యింటికి తీసుకువెళ్ళి గోడమీద అంటించినట్లయితే అది summon అవుతుంది. దానిని గురించి కూడా దీనిలో పూర్తిగా హక్కుతీసుకున్నాం క్రొత్త Sections 6,7 ప్రకారం Civil Procedure

Code లో ఉన్నటువంటి అధికారాలు summon చేసే officer కు extend చేసే టటువంటి వ్యవహారం ఉన్నది. అది యిదివరకు Hyderabad Act లో ఉన్నది తరువాత rule making power ను పురస్కరించుకొని summons ఏరకంగా ఉండాలి? అని ఇవి serve చేయడానికి ఏమి పుచ్చుకోవాలి? scale of allowances to persons summoned ఏమి? పార్టీలు ఏరకంగా deposit చేయాలి? మొదలైన విషయాలగురించి rules చేసేటువంటి హక్కుకూడా దీనిలో తీసుకోబడింది. ఇది ఈ శాసనంయొక్క స్వరూపం. దీనిని సభవారు ఆమోదించవలసిందని కోరుతున్నాను.

* శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) : అధ్యక్షా, మంత్రిగారు ప్రతిపాదించిన సవరణ బిల్లులో కొన్ని కొత్త విషయాలు చేర్చబడినాయి. ఇదివరకు ఉన్నటువంటి చట్టంలో కొన్ని లోపాలున్నాయి. ఈ సందర్భంలో వాటిని మంత్రిగారి దృష్టికి తీసుకురావాలను కొంటున్నాను. దీనికి సంబంధించి, మేము కొన్ని సవరణలు కూడా ప్రతిపాదించాము. మంత్రిగారు చెప్పినట్లుగా articles ను కూడా రెవిన్యూ ఆఫీసర్సు తెప్పించుకోవచ్చుననేది ఒకటి. తన జిల్లాలోనే కాకుండా, ఇతర ప్రాంతాలలో కూడా, నోటీసులు serve చేయవచ్చుననేది రెండవ విషయం. మూడవది, Civil Procedure Code క్రింద ఉండే అధికారాలు కూడా వీరికి ఉండాలనేది. ఇప్పుడు ఆంధ్ర, హైదరాబాదు చట్టాలను సమన్వయం చేసేటప్పుడు ప్రభుత్వాధికారాలు ఇంకా ఎక్కువ అయినాయి. ఇంకా కొన్ని కొత్త అధికారాలను incorporate చేస్తున్నారేమో అన్న సందేహంకూడా కల్గుతోంది. ఒక ఆఫీసరు తన జిల్లాలో ఉండేవారికే notice serve చేయడమనేది కొంచెం కష్టమైనవిషయం. ఒక ఆఫీసరు తన Jurisdiction లో ఉండే వారికి మాత్రం notice serve చేయవచ్చును. ఇతర జిల్లాలలో ఏ ప్రాంతంలో ఎక్కడఉన్నా వారిపై notices serve చేయాలంటే తనపై ఉద్యోగస్థుల ద్వారా పంపించాలే గాని, ఎక్కడఉన్నా ఈ ఆఫీసరు ఇక్కడనుంచి నోటీసు పంపడం ఏమంత ఉచితంగాలేదని నా అభిప్రాయం. తహసీల్దారుగాని, సబ్-కలెక్టరుగాని, కలక్టరుగాని notice ను issue చేసేటప్పుడు— ఎవరికైనా వారు హోదా, rank రీత్యా పిలవకూడదనుకున్నప్పుడు కాని, పిలవవద్దు అని వారు తెలుపుకొన్నప్పుడు గాని వారిని సమను చేయకుండానే వారిదగ్గరకు తన ఉద్యోగస్థులను పంపించి విచారణ చేయవచ్చునని ఈ క్లాజులో ఉన్నది. ఇది ఏమాత్రం కూడా సమంజసముగా లేదనుకొంటున్నాను. Rank అన్నప్పుడు — Notice అందరకూ ఇవ్వవలసినదే. జబ్బువల్లకాని, మరే ఇతర ప్రత్యేక కారణాల వల్లగాని రాలేనప్పుడు ఆ రకంగా తెలుపుకోవచ్చు. దానిని విచారణ ఆఫీసరు ఆమోదించి — వారు రాకుండగానే, తన విచారణ కార్యక్రమ

లను పంపించే ఏర్పాటు చేయవచ్చు. Rank అనేదానిని మంత్రిగారు వివరించ లేదనుకోండి. కొన్ని ప్రత్యేకమైన కేసులలో, హోదా రీత్యా Petition పెట్టు కోవడం వలన పిలవనవసరం లేదని, తన ఉద్యోగస్థులను పంపించాలనీ ఉన్నది. అది కూడా సమంజసంగా లేదు. Rank వల్ల కాకపోయినా — బీదవాడైనాసరే కొన్ని ప్రత్యేక కారణాలు ఉండి, రాలేనని తెలిపితే, అది న్యాయమేనని Officer అనుకొన్నప్పుడు అలాంటి అవకాశం ఇవ్వవచ్చు. ఆ విధమైన సవరణ చేయాలని నేను అభిప్రాయ పడుతున్నాను.

ఇక నోటీసు అందించే విషయంలో నోటీసు తీసుకువెళ్లి ఆ ఆసామికిగాని, అతడులేనప్పుడు ఆ కుటుంబంలోని పెద్దకు గాని ఇవ్వాలనీ, ఆయన కూడా లేనప్పుడు గ్రామాధికారులకు ఇవ్వవచ్చుననీ ఇందులో పొందుపరచబడినది ఇది చాలా ప్రమాదకరమైనదని నేను అభిప్రాయపడుతున్నాను. నోటీసు తీసుకు వెళ్లిన వారు ఆసామిని కనుక్కొని ఇవ్వడమో; లేక ఆఇంటిలోని పెద్ద వారికి ఇవ్వడమో చేయాలి. లేకపోతే దానిని avoid చేసేందుకు వీలులేకుండా ఏ Registered Post లోనో పంపించాలి ఇటువంటి మార్గాలను చూచుకోవాలి గాని గ్రామాధి కారికి ఇచ్చి ఆసామికి ఇచ్చినట్లుగానే భావించడం మంచిదికాదు. దానివలన, ఆసామీకి సకాలంలో నోటీసు అందకుండా చేయడానికి పూర్తి అవకాశాలు ఏర్పడతాయని మనవిచేస్తున్నాను. పైగా గ్రామాధికారుల చేతులలోనికి లేనిపోని అధికారాలు చేరడమేతప్ప మరొకటికాదు. నోటీసు ఆసామీకి అందకుండా చేయ డానికి ఉపయోగపడే యీ క్లాజును సవరించాలని మనవి చేస్తున్నాను.

ఇప్పుడు రెవిన్యూ డిపార్టుమెంటు చాలా అధికారాలు కలిగి యున్నది. అని అందరికీ తెలిసిన విషయమే. ప్రభుత్వంలోని అన్ని డిపార్టుమెంటులలోనూ, జిల్లా తాలూకాలలో కూడా, ఎక్కువ అధికారాలు కలిగిన ప్రధానమైన డిపార్టు మెంటుగా ఉన్నది. సమనుచేయడం విషయంలో ఇప్పుడు ఉండే అధికారాలు చాలక, కోర్టులకు ఉండే అన్ని హక్కులనూ తహశీల్దారులకూ, కలెక్టరులకూ దాఖలు చేయబూనటం ఏమాత్రం కూడా సమంజసంకాదు. రెవిన్యూ డిపార్టుమెంటు అన్ని డిపార్టుమెంటులకు Mother Department గా ఉన్నది. దానికి నోటీసు యిచ్చే అధికారం సరిపోతుంది. కోర్టుకు ఉండే అధికారాలను అన్నిటినీ దీనికి కలగచేయ బూనటంవల్ల ఎక్కువ అధికారాలు వచ్చేస్తాయని నాభయం. అందు వల్ల మంత్రిగారు ఈ విషయమై జాగ్రతగా ఆలోచించి, దానిని సవరించాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా ! శ్రీ ఎల్లమంద్రా రెడ్డిగారు చెప్పిన విషయం ఇదివరకే ఉన్నది. "Head of the village in

which he lives'' అనేదానికంటే అన్యాయమైన section ను ఇప్పుడు పెట్టారు. ఇదివరకు ఉన్నదానికే యల్లమందారెడ్డిగారు oppose చేశారు. చేయకతప్పదు కూడా. అదీకాక, ఒక ఆసామీ ఇంటిలో ఉండకపోతే ఊళ్లో ఉన్నాడో, లేదో తెలియదు. ఎప్పుడు వెళ్లాడో, ఎక్కడకు వెళ్లాడో తెలియదు. అతను ఎక్కడ ఉన్నాడో తెల్సుకొనేదానికి బదులు అక్కడ కాగితం అంటిస్తే సరిపోతుంది అనేపరిస్థితికి తీసుకువచ్చారు.

శ్రీ కె. వెంకటరావు : Civil Procedure Code ఏమిటి?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Civil Procedure Code నూ, Revenue Code నూ ఒకేమాదిరిగా నడిపినట్లయితే వ్యవహారంలో చాలా తేడాలు వస్తాయి. సివిల్ వ్యవహారాలలో అవతలివారూ, ఇవతలివారూ contest చేసుకోవడం, తగాదారావడం ఇదంతా ఉంటుంది. కాని రెవిన్యూ డిపార్టుమెంటు ఎప్పుడో, ఏదో అనుకున్నది అనేపేరుతో ఆ కాగితాన్ని పంపించినట్లయితే అతను ఇంట్లో ఉండకపోవడం తటస్థిస్తుంది. ఉదాహరణకు మా తాలూకాలో రైతులంతా పల్లపుప్రాంతాలకు వెళ్లిపోతారు. మళ్లా 3 నెలలు అయిన తరువాత వస్తారు. ఈ లోపున మునసబు కరణాలు వారికి అన్యాయం చేయదలచుకొంటే సరిగా ఆ సమయంలోనే కాగితాన్ని తీసుకువెళ్లి ఇంటిగోడకు అంటిస్తారు. 'Village Head' కు ఇవ్వాలన్నారు. Village Head అంటే గ్రామాధికారులు. సాధారణంగా వారి కుట్రలేనిదే ఇటువంటి వేమీ జరుగవు. సమయానికి రైతు ఉండడు. సంజాయిషీ చెప్పుకోడానికి సిద్ధంగాలేడు. అతను తిరిగి వచ్చేలోపున execution కూడా పూర్తిఅయిపోతుంది. ఏమైనా చెప్పుకోడానికి కూడా అవకాశం ఉండదు. అతికించాము అని చెప్పేవారెవరు? రెవిన్యూ ఆఫీసరు గ్రామంలోకి వస్తారు. Village Headman కు ఇచ్చాము; ఇంటిగోడకు అంటించాడనో, తలుపుకు తాళం వేసేచోట అతికించాడనో చెబుతారు. కాని, అసలు రైతుకు తెలిసేదెట్లా! అతనికి కాగితం ఇవ్వకుండానే It is being affixed అని వ్రాస్తారు. శ్రీ ఎల్లమందా రెడ్డిగారు చెప్పినట్లుగా పాతదానినే తీసేయవలసిన పరిస్థితిలో, దానిని తీసుకు రావడంవల్ల చాలా కష్టమైన పరిస్థితులు ఏర్పడతాయి. కాబట్టి ఇవి మినహాయించాలని కోరుతున్నాను. ఇక తక్కిన విషయాలు నేను చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాదు-జనరల్) : అధ్యక్షా! ఇప్పుడు ఈ ఆక్టుకు ప్రభుత్వం అమెండుమెంటు తెస్తున్నారు. హైదరాబాదు ల్యాండు రెవిన్యూ ఆక్టులో సమన్సు గురించి వివరాలు ఉన్నాయి. ఆ వివరాలను యిందులో

చేర్చకుండా రూల్సులో పెడతాము అంటున్నారు. ఆ రూల్సు అయిన, యిప్పుడు టేబిలు మీద పెట్టడానికి ఇందులో అవకాశం లేకుండా ఉంది. నేను ఒక అమెండు మెంటు ద్వారా అటువంటి రూల్సును 30 రోజులలోగా టేబిలుమీద పెట్టాలని... (Interruption)

శ్రీ కె. వెంకయ్యరావు: ఆదేశం యిచ్చినప్పుడు చెప్పవచ్చు.

మిస్టర్ స్పీకర్ : చెప్పనివ్వండి.

శ్రీ పి. నరసింగరావు: సమన్సు serve చేసినప్పుడు, ఆ సమన్సు, ఎవరికైతే serve చేయవలసి వస్తుందో, ఆయన ఇంట్లో లేకపోయినప్పుడు, ఆ ఇంట్లో ఉండే అడల్టుసుకుగాని, వారుకూడ లేకపోతే తలుపుమీద అంటించడమో, లేక పోతే విలేజి హెడ్‌మన్‌కు యివ్వాలని యిందులో ఉంది. సాధారణంగా గ్రామాలలో తగాదాలు ఉంటూంటాయి. ఏదో విధమైన అభిప్రాయభేదాలు గ్రామాలలో ఉంటాయి ఆటువంటి పరిస్థితులలో trouble కలుగజేయాలనే ఉద్దేశ్యముతో విలేజి హెడ్‌మన్సు ప్రవర్తించడం జరుగుతోంటుంది. ఒకొక్క సందర్భంలో ఆయన ఆ తేదీలోపల సమను సర్వుకాకుండ చేసే పరిస్థితి వస్తుంది. అందుచేత సమను సర్వుచేసే అధికారం Village Officers కు యివ్వడం మంచిదికాదు. అందుచేత దానిని చట్టంనుండి తొలగిస్తే బాగుంటుంది. సమన్సు serve చేసిన తరువాత attend కాకపోతే, 'హాజరుకాలేనని' దరఖాస్తు పెట్టుకొన్నట్లయితే attendance ను dispense చేయవచ్చునని ఉంది. ఇది discriminate చేయడం క్రిందకు వస్తుంది. అంటే ఒక జడ్జిగాని, రెవిన్యూ ఆఫీసరుగాని, ప్రిసైడింగు ఆఫీసరుగాని, ఆ సమయానికి దరఖాస్తు ఉన్నా లేక పోయిన వాళ్ల అటెండెన్సు అక్కర లేకుండా చేయవచ్చును. అందుచేత ఈ క్లాజును నేను వ్యతిరేకిస్తున్నాను.

* శ్రీ జి. నాగేశ్వరరావు (రాజోలు - రిజర్వుడు): అధ్యక్షా ! ఇప్పుడు original Act లో Village Munsiff సమను serve చెయ్యడం అనేది ఉంది. ఆ Village Munsiff ఆ నియమిత కాలంలో సర్వు చేయకుండా ఉన్న సంఘట నలు అనేకం ఉన్నాయి. అంతేకాకుండా రెండు మూడు రోజులు అయిపోయిన తరువాత సమన్లు యిచ్చినటువంటి సందర్భాలు ఉన్నాయి. అసలు Original Act లో ఉన్న దీనినే అమెండు చేయడానికి బదులు 'గోడకు అంటిస్తేచాలు' అని అమెండు చేయబోతున్నారు. ఇది ఏమాత్రం మంచిదికాదు. ఈ విధంగా అమెండు చేసినట్లయితే అసలు వారికి అందకుండానే పోతుంది. అందుచేత Village Munsiff serve చేయడం అనేది తీసివేసి స్వయంగా ఆకుటుంబ యజమానికి గాని, లేకపోతే

ఆ కుటుంబంలో ముఖ్యులకు గాని అందివ్వాలి. అలాచేయకపోతే ఏపర్పస్ కోసం చేస్తున్నారో అది నెరవేరదు. అట్లు చేసినట్లయితే వెంటనే అతను హాజరై చెప్పకో దానికి వీలుంటుంది

సమన్సు యిచ్చేటప్పుడు Jurisdiction లో ఉండేటటువంటి మనిషికే గాక, 'Within the District' అని యిందులో అమెండుమెంటు పెట్టారు. జిల్లాలో ఏ మనిషికైనాసరే సమను యిస్తామని దీని అర్థం. ఇది సరియైనదికాదు. Jurisdiction లోనే సమన్లు జారీచేయాలని, అమెండు చేయాలని నేను కోరుతున్నాను.

* శ్రీ కె. వెంకటరావు : అధ్యక్షా ! ఇప్పుడు జరిగిన చర్చలో ముఖ్యమైన విషయం ఏమిటంటే — గోడకు సమన్లు అంటించడంవల్ల, ఆ సమన్లు అందినట్లుగానే భావిస్తామని అంటున్నారు. అలా ఎన్నటికీ జరుగదు. మామూలుగా జరిగే వ్యవహారాలు అన్నీ జరిగిన తరువాత కూడ, ఆ మనుష్యులు దొరకకపోతే ఆ విధంగా గోడకు అంటిస్తామని అన్నాం. నార్మల్ ప్రొసీజరు అంతా జరిగిన తరువాతే గోడకు అంటించడం అనేది ఉద్భవిస్తుంది. ధర్మం అంతా పార్టీమీదే ఉన్నట్లుగా భావిస్తున్నారు సభ్యులు అధ్యక్షా ! తమకు తెలుసును. సమను వెళ్లిన మనుష్యులు ఆరు నెలలు కనపడని సందర్భాలు ఉన్నాయి. Avoid చేస్తారు. అతనికి interest ఉంది కాబట్టి ఆ విధంగా చేస్తాడు. ఈ విషయాలన్నీ మన అందరకీ తెలిసినవే. ఒక పోరంబోకులో ఒక చెట్టుకొట్టుకొని పోతాడు. ఆచెట్టును పట్టుకోవాలి. వాడు ఎక్కడకో పోతాడు. సమను పంపాలి. అందుకోసమే jurisdiction extend చేశారు. దానిని రెస్ట్రిక్టు చేయలేదు. Village Munsiff సమన్లు సర్వ్ చేయడం గురించి విమర్శించారు. సివిల్ ప్రొసీజరు కోడ్ ప్రకారం మొదట నార్మల్‌గా సమను జారీచేస్తారు. తరువాత రిజిష్టరు నోటీసు యిస్తారు. ఆ పైన గోడకు అంటించడం, ఆ పైన బైలబుల్ వారంటు. ఇన్ని స్టేజెస్ ఉంటాయి. మొట్టమొదటే గోడకు అంటించరు. సివిల్ ప్రొసీజరు కోడ్‌ను అడాప్టు చేసుకోవడంవల్ల అదనంగా కొన్ని ఫెసిలిటీస్ వస్తున్నాయి గాని ఉన్నవాటిని తీసివేయడంలేదు. ఈ విమర్శలు అన్నీ అపోహల వల్ల చేసినవి గాని అంతకన్న మరేమీలేదు.

ఇక jurisdiction గురించి నాగేశ్వరరావు గారు మాట్లాడారు. పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం తాలూకాలో ఉన్న ఒక ఆసామీకి రాజోలు తాలూకాలో భూమి ఉంటుంది. నరసాపురంలో ఉన్న ఆసామిపై రాజోలులో ఉన్న జిల్లా మునసబుకు సమన్సు జారీచేసే అధికారంలేదా? నరసాపురంలో ఉండే

అసామీకి, రాజోలులో భూమి కలిగి ఉండడానికి హక్కు ఉన్నప్పుడు, ఆభూములపై సమన్సు జారిచేసే అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా రాజోలు మునసబుకు అధికారం ఉండాలి. ఈ చట్టం 1863 లో ప్యాసయినది. 1958 లో దీనికి అమెండుమెంట్సు తీసుకొని వస్తున్నాము. ఈ వంద సంవత్సరాలలో జరిగిన మార్పులు ఇందులో తీసుకొని రాబడినవి. అంతకంటే యిందులో క్రొత్త ఏమీలేదు. కాబట్టి ఈ బిల్లును ప్యాసుచేయమని కోరుతున్నాను.

శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం - జనరల్): నోటీసు అంటించే అధికారం Village Munsiff కు యివ్వవలసిన అవసరం యేముంది?

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు సమాధానం యిచ్చారు. యిక కూర్చోండి. అసలు ఆచారం ఏమిటిఅంటే అందరూ మాట్లాడిన తరువాత యింకెవరూ లేకపోతే మంత్రిగారు సమాధానం యిస్తారు. వారు సమాధానం యిచ్చిన తరువాత సభ్యులకు మాట్లాడే అవకాశం ఉండదు. ఎప్పుడైనా extra-ordinary పరిస్థితులలో నా యొక్క పర్మిషన్‌తో మాట్లాడవచ్చు. ఇప్పుడు అలాంటి అసాధారణ పరిస్థితులు ఏమీ లేవు. కాబట్టి కూర్చోండి.

The question is :

"That the Madras Revenue Summonses (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a first time."

The motion was adopted.

Sri K. Venkata Rao : I beg to move:

"That the Madras Revenue Summonses (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a second time."

Mr. Speaker : The question is:

"That the Madras Revenue Summonses (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a second time."

The motion was adopted.

CLAUSE 2.

Sri K. Koti Reddy (Lakkireddipalli): I beg to move. That in Sub-clause (a) of clause 2 between the words 'Andhra' and 'area' insert the word "State."

Mr. Speaker : Motion moved.

* శ్రీ కె కోటిరెడ్డి అధ్యక్షా! ఈ అమెండుమెంటు అవసరం ఏమిటి అంటే, ఆంధ్ర దేశం, ఆంధ్ర రాజ్యం, ఆంధ్ర భూభాగం అనేపదాలపై సామాన్య జనులకు ఉండేటటువంటి అభిప్రాయానికి, legal documents లో ప్రచురించే పదాలకు కొంత అపార్థం చేసుకోవడం జరుగుతోంది ఇప్పుడు మనం హైదరాబాదులో ఉన్నాం. ఆంధ్రులు హైదరాబాదుకు వచ్చి యిది చేశారు, అది చేశారని కొంత మంది మాట్లాడుతున్నారు.

వారి అభిప్రాయంలో ఆంధ్రులు అంటే తెలంగాణలోనివారు కాదని ఉన్నది కాని అది సత్యంకాదు. ఆ విషయంకూడ వారికి తెలియకపోలేదు. తెలంగాణ ఆంధ్రలో చేరనప్పుడు మనం ఆంధ్ర స్టేట్ అని అనేవారం. తెలంగాణా చేరిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్ అంటున్నాము. ప్రశ్నోత్తరాల సందర్భంలో మంత్రిలు ఆంధ్ర ప్రాంతంలో ఫలానా ఉన్నది, తెలంగాణ ప్రాంతంలో ఫలానా ఉన్నది అని చెప్పుతుంటారు. ఇది చట్టాలు తెలిసిన లాయర్సుకు ఫరవాలేదు. కాని ఏమీ తెలియని సామాన్య ప్రజానీకంలో కొన్ని అపోహలు కలుగుతవి. ఆంధ్ర స్టేట్ area ఆంధ్ర ప్రదేశ్ స్టేటు area అంటే ఎలాంటి అపోహలకు ఆస్కారముండదు. మంత్రిలు జవాబు చెప్పునప్పుడు Andhra area అంటే వినే సామాన్య ప్రజలకు ఏది Andhra area; ఏది కాదు? అనే విషయం అర్థంకాదు. అందువల్ల తెలంగాణ ఆంధ్రకాదు; తెలంగాణులు ఆంధ్రులు కారు : తెలంగాణ Andhra area కాదు అనే అభిప్రాయం వ్యాపించిపోతున్నది. అలాంటి అభిప్రాయం వ్యాపించనీయకుండా జాగ్రత్తగా ఉండవలయును. అందువల్ల legal documents లో గూడ ఇలాంటి పదాలు వాడనిచో చాలా బాగుంటుందని నా అభిప్రాయం. నేను సికిందరాబాదులో ప్రింటుఅయిన, 'Our Deccan' అని పిల్లలు చదువుకొనుటకు ఉద్దేశించిన ఈ పుస్తకములో నుండి కొంత చదివి వినిపిస్తాను.

"The Andhras of the Circars, Rayalaseema and Telangana are all fortunate to have one State. We shall hope for a bright future for our new State."

ఆంధ్ర ప్రాంతం అంటే తెలంగాణ, రాయలసీమ, కోస్తాప్రాంతం అని ఇంత చిన్నపుస్తకములో గూడ వ్రాశారు. కాని మన legal decuments లో Andhra area అంటే తెలంగాణ excluding అని అర్థం వస్తున్నది. ఆ విధంగా ఉండడం బాగుండదు. ప్రత్యేకంగా ఆంధ్ర భాగాలను వర్ణించవలసి వచ్చినప్పుడు కోస్తా ప్రాంతమును సాగర్ సీమ అనవచ్చు. రాయలసీమను రాయలసీమ యని,

తెలంగాణను తెలంగాణ యని అనవచ్చు. మొత్తానికి Andhra Pradesh State area అని అనవచ్చు. Andhra area అంటే అందులో తెలంగాణ కలిసి ఉన్నట్లు భావించాలని నా అభిప్రాయం. కాబట్టి ప్రభుత్వం నా అమెండ్‌మెంటును ఒప్పుకున్న, ఈ అపోహలకు తావులేకుండా ఉంటుంది. ఆంధ్రులు అంటే తెలంగాణ వారు కాదు, అనే అభిప్రాయం రాకుండా చేసిన బాగుంటుందనే అభిప్రాయంతో నేను ఈ అమెండ్‌మెంటును తెచ్చాను. నా చేతికి అందిన బిల్లులకు మాత్రం అమెండ్‌మెంటును తెచ్చాను. ఇది వరకే కొన్ని బిల్లులు pass అయినవి. అయితే వాటిని గూడ ఈ విధంగా సవరించవచ్చును. ఈ విషయంలో రెవెన్యూ మంత్రి గారు కొంచెం దీర్ఘంగా ఆలోచించి సామాన్య ప్రజలు misunderstand చేసుకొనే అవకాశాలు లేకుండా చేయుటకు నా అమెండ్‌మెంటును అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు : అవసరం లేదని ప్రభుత్వం యొక్క అభిప్రాయం. ఇది వరకు చేసిన Act లలో గూడ Andhra area అనే ఉన్నది. కాని Andhra State area అని లేదు. ఇప్పుడు ఆంధ్ర స్టేట్ లేదు. It is an old reference. It is going to die. State of Andhra Pradesh అయినది. Andhra area అని ఇది వరకు పెట్టినాము. ఇప్పుడు మరల Andhra State area అని పెట్టిన ఇంకా ఎక్కువ confusion ఔతుంది. కాబట్టి ప్రస్తుతం దానిని విరమించుకోవలసిందని కోటిరెడ్డి గారిని కోరుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : దానిని మీరు press చేస్తున్నారా ?

శ్రీ కె. కోటిరెడ్డి : Press చేయుట లేదు. ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చాను. నా సవరణను withdraw చేసుకొంటున్నాను.

The amendment was, by leave of the House, withdrawn.

Mr. Speaker: The question is:

"That Clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

CLAUSE 3.

Sri K. Koti Reddy: I am not moving my amendment, Sir.

Mr. Speaker: The question is:

"That Clause 3 do stand part of the Bill."

The motion was adopted.

Clause 3 was added to the Bill.

CLAUSE 4.

Mr. Speaker: The question is:

"That clause 4 do stand part of the Bill."

The motion was adopted.

Clause 4 was added to the Bill.

CLAUSE 5.

Sri. B. Sankaraiah. I beg to move:

"For the words 'within the District', in Section 1 of the principal Act, substitute the words 'within the jurisdiction.'"

Mr. Speaker: Motion moved.

శ్రీ బి. శంకరయ్య: సమన్లు జారీ చేయుటలో Jurisdiction అన్నప్పుడు Civil Procedure Code ను అవలంబిస్తున్నామని చెప్పినారు. అలాంటప్పుడు ఒక తాసిల్ దారు ఎక్కడో హైదరాబాదులోనో మరే జిల్లాలోనో ఉన్న వ్యక్తికి సమన్లు జారీ చేయడమనే పద్ధతిగాకుండ within the Jurisdiction అన్నప్పుడు జిల్లాలలో కలెక్టర్ను పర్మిషన్‌తో చేయవచ్చును. జిల్లా సరిహద్దులు దాటి ఉన్నప్పుడు రెవెన్యూబోర్డు లేక ప్రభుత్వంద్వారా సమన్లు జారీచేయవలెను. అంతేగాని ఒక డిప్యూటి తాసిల్ దారు ఎక్కడో ఏ జిల్లాలోనో ఉన్న వ్యక్తికి సమన్లు జారీచేయడం, ఆ సమన్లుగూడ ఏ గ్రాము కరణంచేతికో, లేక మునసబుచేతికో ఇచ్చి వెళ్ళడం, దానికి అతనిని bind కావాలని చెప్పడం చాలా అన్యాయంగా ఉన్నది అయితే విచారణ చేయకూడదనికాదు. విచారణ అవసరమనుకున్నప్పుడు ఆ వ్యక్తి ఎక్కడ ఉన్నప్పటికి విచారణ చేయవలసిందే. కాని అలా చేయునప్పుడు ఏ ఆఫీసరు, ఆ సమన్లు జారీచేయునో అతనికి Jurisdiction ఉండాలి. లేనప్పుడు పై అధికారి ద్వారా చేయాలి. అందువల్ల ఈ సవరణను అంగీకరించాలని కోరుతున్నాను.

* శ్రీ జి. నాగేశ్వరరావు: అధ్యక్షా! ఇందాక clause క్రింద మంత్రి గారు యింకే జిల్లాలోనైనా అతని property వుంటే అది చేయవలసివుంటుంది గదా! అని చెప్పారు. అయితే Jurisdiction లో యింకొకచోట property వున్న

ప్పటికీ, అది ఆ మనిషికే jurisdiction లో వుండే మనిషికే ఆ సమను అంద జేయడం జరుగుతుంది. ఇంకో జిల్లాలోగాని, యింకో తాలూకాలోగాని property గనుక వుంటే, అక్కడ ఆ jurisdiction లో వుండే మునసబుకు ఆ సమన్ serve చేస్తాడు. అంతే తప్ప, యీ jurisdiction గాక ఏ జిల్లాలోనో వున్నవారికి యీ సమన్‌ను జారీచేయడం ఎట్లా సాధ్యమవుతుంది? ఈ jurisdiction లో వుండే భూములకు సంబంధించిన సమను, యీ భూములకు సంబంధించిన వ్యక్తి యింకొకచోట వుంటే ఆవిధంగా చేయవచ్చు. అంతేతప్ప, jurisdiction లో అతను వున్నాడా; లేదా; అసలు అతను ఏగ్రామమునకు చెందినవాడు, యివన్నీ కాకుండా- ఆ jurisdiction లో అతను కాపురం వున్నట్లయితే, jurisdiction లో ఆ వ్యక్తికే సమన్ serve చేయవలసివుంటుంది. Clause లో 'within the district' అనివుంది గద అని ఆజిల్లాలోవున్న ఏవ్యక్తికైనాసరే ఆసమన్‌ను serve చేయవచ్చునన‌డం ఎట్లాసాధ్యమో నాకేమీ అర్థంకావడం లేదు అందువలన within the district అని గాక, "within the jurisdiction" అని మార్చాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు : అటువంటి అత్యవసరమైన పరిస్థితి వున్నది గనుకనే యిందులో ఆ విధంగా ఏర్పాటు చేయడమైనది. అంతేగాని అందులో వేరేమీ లేదు.

Mr Speaker: The question is: "For the words 'within the District in Section 1 of the Principal Act,' substitute the words "within the jurisdiction".

The motion was negatived

Mr. Speaker: The question is:
"That Clause 5 do stand part of the Bill."
The motion was adopted.
Clause 5 was added to the Bill.

CLAUSE 6.

శ్రీ బి. శంకరయ్య : అధ్యక్షా! Clause 6 ను delete చేయాలని నా సవరణ. ఇంతదాక మంత్రిగారు మాట్లాడుతూ — Civil Procedure Code లో ఏ procedure ను అవలంబించాలనివుందో, — ఆ procedure అంతా adopt చేస్తూ, దానికే యీ సవరణను కూడా పెట్టాము అన్నారు. అయితే Civil

Procedure Code లో మునసబు ద్వారా అందించాలనిస్తుందా; అని మంత్రిగారిని నేను ప్రశ్నిస్తున్నాను. ఆవిధంగా గనుక Civil Procedure Code లో వున్నట్లయితే మరల యిక్కడ దానిని చేర్చవలసిన అవసరమేముంది? ఇప్పుడు Civil Procedure Code లో వుండే అధికారాలను మాత్రం ప్రభుత్వం తీసుకోవాలని ప్రయత్నిస్తుందే తప్ప, దానిలో సూచించిన procedure ను మాత్రం అవలంబించడం లేదనవలసివుంటుంది. ఇద్దరు వ్యక్తుల మధ్య తగాదా వచ్చినప్పుడు ఆ తగాదాను విచారించేది వారె అయినప్పుడు, ఆవిషయం వేరు అయితే యిక్కడ సమను జారీచేసేది, case బనాయించేదికూడా revenue అధికారులకు సంబంధించివుంది. అటువంటప్పుడు విచారణ జరిపేదికూడ రెవెన్యూ అధికారులే. ఈ విచారణ అనేది case పెట్టేవారే కాకుండా దానిని వేరుచేయవలయును అని case పెట్టినవారు విచారణచేసి, తీర్పు యివ్వడం సరియైనది కాదని యిప్పటికే ఎన్నో వేరుచేశాము. ఇంకా అనేకవిభాల వేరుచేయడం న్యాయం అనుకొంటున్నాం. ఇటువంటి పరిస్థితిలో notice నైనా procedure ప్రకారం ఆ వ్యక్తికి అందజేయకుండా, ఆ గ్రామ కరణం చేతికో, లేక మునసబు చేతికో యిచ్చి, వారు గ్రామానికి సంబంధించిన అన్ని విషయాలూ చూస్తున్నారు గనుక, దీనినిగూడా చూస్తారని చెప్పడం ఎంతమాత్రం సబబుకాదు. ఈవిధంగా కరణంకో, మునసబుకో ఆ నోటీసును యిచ్చినప్పుడు, అది ఆవ్యక్తికే యిచ్చినట్లుగా పరిగణించడం జరుగుతున్నది అటువంటి సమయంలో ఆవ్యక్తికి వ్యతిరేకంగా కొంతవరకు అన్యాయం జరగడానికి అవకాశముందనే విషయం అందరికీ తెలిసినదే. ఈవిధంగా ఒకరికి యివ్వవలసిన notice ను యింకొకరికి యిచ్చి, అది మాత్రం ఆవ్యక్తికే యిచ్చినట్లు భావించడం వలన, ఆవ్యక్తి గనుక గ్రామంలో లేకపోతే......

మిస్టరు స్పీకర్ : అంటే — మీ ఉద్దేశం అసలు గ్రామ మునసబు, కరణాలకు ఆ నోటీసును అందజేయడమే తప్పు. అదికూడా కాకుండా యింటిమీద అంటించడం......

శ్రీ బి. శంకరయ్య . అధ్యక్షా ! అదికాదండి. ఈ clause delete చేయమనడంలో అర్థమేమిటంటే—

శ్రీ కె. వెంకటరావు : అధ్యక్షా! Section 3 of the Act లో

"The summonses shall be served personally on the person concerned or if he cannot be found, it may be left for him on some adult member of his family residing with him or with the head of the village in which he lives ఉన్నది."

"ఈ విధంగా 3 Sections వున్నవి. ఈమూడూ కాకుండా, యిప్పుడు 4 వది కూడా వారు కలుపుతున్నారు. Civil Procedure Code ప్రకారం మొదట ఆ వ్యక్తికే సమనును అందజేస్తారు. ఒక వేళ ఆవ్యక్తి గనుక లేకపోయినట్లయితే, ఆ యింటిలోని adult member కు దానిని అందజేస్తారు. అతనుకూడ లేకపోతే ఆ గ్రామాధికారికి దానిని అంద జేయవలయును. ఇక యిప్పుడు Civil Procedure Code ప్రకారం 4 వ stage ఏమి చెబుతున్నదంటే— గోడమీద అంటించవచ్చు అంటున్నారు. ఈ 4 stages కలిపి comprehensive section అవుతుంది, కాని మొదటి మూడువశలు తీసివేసి యిప్పుడు కొత్తగా గోడమీద notice అంటించి యిదే మొత్తం సమను అనుకోమంటే— దానికి అర్థంలేదు. అది న్యాయంకాదు. ఈ interpretation తప్పు. పై మూడు చర్యలు జరిగిన తరువాతగాని, నాలుగవ చర్య తీసుకొనడానికి వీల్లేదు. కనుక యీ విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తించ వలయునని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా ! అవి యిందులో alternatives. అవి ఒకదాని తరువాత మరొక చర్యను అమల్లో పెట్టవలయునని మంత్రి గారు చెప్పినదానిలో ఎక్కడాలేదు. 'or' అంటే అదికాకపోతే అనిమాత్రమే అర్థం.

శ్రీ కె. వెంకటరావు : ఇది simple commonsense కు సంబంధించిన point. పైగా ప్రతిచోటా యింతకుముందు జరుగుతున్న విషయమే మరి యిది గోపాలకృష్ణయ్యగారికి యిలా ఎందుకు తట్టిందో నాకు అర్థం కావడంలేదు. అక్కడ 'or' అని అంటే procedure ప్రకారం వెళ్లవలయుననిగాని, ఆఖరు దానినుండి మొదటికి రావలయునని కాదు

మిస్టర్ స్పీకర్ : మొదటిది clear గానే వుంది.

"Summonses shall be served personally on the person concerned or if he cannot be found, it may be left for him with some adult member of his family residing with him."

"ఇక రెండవదానికి సభ్యులు వేరే సవరణ పెట్టారు; దానిని నేను allow చేస్తున్నాను. అది వారు అన్యాయం అంటున్నారు. ఇక సభవారి యిష్టం. ఆ సవరణ వున్నది. అయితే అదికాకుండా యింకొక కొత్తదికూడా మీరేమని పెడు తున్నారు అంటే— 'if he cannot be found' అనేదానిలోనే— "with the adult member or with the head of the village or it may be affixed—" అనేది వస్తున్నది. అందుచేత, యిది alternative అయితే యీ

alternative అనేది 'If he cannot be found' అన్నదానికి మాత్రమే వర్తిస్తుంది. 'Summons shall be served' అన్నదానిలో "or with the head of the Village in which he lives". "కనుక, ఆఖరు దానిని delete చేయడంపై మీ సవరణగురించి మాట్లాడండి. తరువాత రెండవ సవరణకు వద్దాం.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు (నందిగామ) అధ్యక్షా! శ్రీ వెంకటరావుగారు యీ విషయాన్ని యింతకుముందే వివరించారు. ఇందులో ఏమున్నదంటే—ముందు వ్యక్తికే సమను అందజేస్తారు; అతను లేకపోతే యింటిలోవుండే adult member కు అందజేస్తారు. ఈ రెండు కాకపోతే— మూడవదాని ప్రకారం, head of the village అంటే...

మిస్టరు స్పీకరు : దానికి తరువాత వద్దాం, ముందు మొదటిదానిని కొట్టేసిన తరువాత రెండవ దానిని గురించి మాట్లాడవచ్చు.

పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : నేను యీ క్లాజుమీదనే మాట్లాడుతున్నానండి.

మిస్టరు స్పీకరు . నేను చెప్పేది వినండి. రెండు సవరణలు కలిపి మాట్లాడడానికి వీల్లేదు. ఇందులో మొదటిది— కొత్తగా యిచ్చింది కొట్టివేయమని, అది పూర్తి అయిన తరువాత అసలు సెక్షన్. ఇక అందులో clause ప్రసక్తిలేదు. అసలు section లోని 'with the head of the village' అనేదే తప్పుఅని వస్తే అది వచ్చినప్పుడు తిరిగి మాట్లాడుదురు గాని. అదీ, యిదీ రెండూ కాకుండా confuse చేసి మాట్లాడకండి. యిందులో పరిస్థితి ఏమిటంటే— వారు పెట్టింది కొత్తది. అసలే అన్యాయంగా వుంటే—మళ్లీ యిదికూడా ఎందుకు పెడుతున్నారు! అని వారి భావం.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : అధ్యక్షా! అదిసరే. ఇప్పుడు discussion...

మిస్టరు స్పీకరు : నేనిప్పుడు general discussion కు allow చేయడం లేదు. మొదట amendment move చేస్తున్నప్పుడే exact గా మాట్లాడాలి. అది అయిపోయింది. ఇప్పుడు వారు కొంత కలిపారు. మీరిప్పుడు పాతదానిమీద మాట్లాడడంవలన time waste అవడం, confusion కలగడంతప్ప లాభమేమీ వుండదు. అందువలన మీరు ఆఖరిదానిమీద మాట్లాడండి.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు; మీరు చెప్పినది అర్థం కాకుండా ఉన్నది. 6 వ క్లాజు సెక్షను 3 కు సవరణ. దానిని మనం చర్చిస్తున్నాము. అవునా? దాని మీదనే నేను మాట్లాడు తున్నాను.

Mr. Speaker : Will he please resume his seat ? I have given my ruling. చివర addition కు సంబంధించిన సవరణపై తప్ప మాట్లాడడానికి వీలులేదు.

Sri. Pillalamarri Venkateswarlu : Will you Sir; kindly follow what I am saying? Deletion means opposing the new clause. That is why I have to discuss the clause.

మిస్టర్ స్పీకర్ : అది తరువాత రావచ్చును.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : 'తొలగించాలి' అనేది ఒక సవరణ. అంటే ఉన్న క్లాజును వ్యతిరేకిస్తున్నట్లు అన్నమాట. అప్పుడు క్లాజులో ఉన్న విషయాలను చెప్పవలసి యున్నదికదా. Deletion అంటే oppose చేయడం. నేను 6 వ క్లాజును oppose చేస్తున్నాను.

Mr. Speaker: Yes. I allow it.

* శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Thank you, Sir. సంగతి ఏమంటే ఉన్న అనుమానాలను పరిష్కారం చేసుకొని సరిఅయిన సవరణలను చేసుకోవాలి. 'By affixing it at the door' అని ఉన్నది, 'with the head of the village in which he lives' అని ఉన్నది. Head of the village కి ఇచ్చినట్లయితే, door కు affix చేయనవసరం లేదనేనా దీని భావం ? 'or' అంటే ఏమిటి ? ఏదో ఒకటి చేసిన సరిపోతుందనేనా? ఈ విషయమై మంత్రిగారు సమాధానం చెప్పాలి. Head of the village కి ఇస్తే చాలును; గోడకు అంటించ నక్కర లేదు అంటారా అది పార్టీకి నష్టం కలిగిస్తుంది. ప్రతి గ్రామంలోను కక్షలున్నాయి; మునసబ్ కరణాల తగాదాలున్నాయి. Head of the village కి ఇచ్చినాము అని చెప్పి మిగతా భాగం — గోడకు అంటించే భాగం — implement చేయ నక్కరలేదు. 'or' బదులు 'and' పెడితే బాగుంటుందేమో ?

మిష్టరు స్పీకరు : అట్లా అయితే మీరు ఒప్పుకుంటారా ?

శ్రీ జి. యల్లమందారెడ్డి : Head of the village కి సంబంధించిన భాగం తీసివేసి 'and' ను 'or' బదులు పెడితే ఒప్పుకుంటాము.

శ్రీ కె. వెంకటరావు : 100 సంవత్సరాలనుంచి ఎక్కడా తగవు లేకుండా నడుస్తున్న సందర్భంలో 'Head of the village' కి సంబంధించిన భాగం తీసి వేయడం ఉండదు. Head of the village అక్కడ permanent గా ఉండ బోతున్నాడు—ఏది ఏమైనా.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : ఈ సవరణ ఈ రోజునే వచ్చింది. 'or' అని ఉంటే Head of the village కి ఇచ్చాను అంటాడు, ఇవ్వక పోయినా.

శ్రీ కె. వెంకటరావు : Affix చేయడం ఒకటే క్రొత్తగా వచ్చినది. మిగిలిన విషయాలు 1860 నుంచి వస్తున్నవే. ఈ రోజున తప్పు పట్టుకోవడంలో అర్థం కనిపించడం లేదు ఇది వరకు లేని క్రొత్త ఇబ్బంది రావడం లేదు.

మిస్టరు స్పీకరు : 'or' బదులు 'and' పెట్టడంలో అర్థం కూడా నాకు కనిపించడం లేదు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : ఎందువల్ల ?

Mr. Speaker : Mr. Venkateswerlu is going on false prestige. I am going to try to help everybody. I am not going on false prestige. I do not beleve in false prestige. ఏమైనా పొరపాటుంటే చెబితే దిద్దుకుంటాను. As a lawyer చెబుతున్నాను. 'నేను move చేశానుకదా' అనుకోవద్దు. 'And' అనడంలో అర్థం లేదు. The summons shall be served personally—on the person—అది ఒకటి. Or if he cannot be found it may left for him with some adult member of the family residing with him—న్యాయమే. ఊరిలో లేకపోతే ఏమి చేయాలనే ప్రశ్న ఉన్నది It may be affixed at the door or left with the Head of the village. ఇందులో అన్యాయం ఉన్నదని మీరు అంటారు. బాగానే ఉన్నది. ఓడిపోవడం, గెలవడం సంగతి అట్లా ఉంచండి. ఆ విషయం arguable; we can sympathise with it. ఆ విషయం మీద చెప్పండి. 'And' అని పెట్టడంలో అర్థం లేదు. He has a right to touch the Section. He may please confine himself to saying that the new addition is injurious and disadvantageous—ఆ విధంగా చెప్పండి.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : నేను మంత్రి గారిని అడిగేది ఒకటే. 100 సంవత్సరాల నుంచి ఉంటున్నది అన్న విషయం కాదు. అది నిజమే అనుకోండి. ఈ మధ్యకాలంలో ప్రజలకు గ్రామ మునసబులకు, కరణాలకు, పోలీసులకు తెలివి తేటలు పెరిగినాయి. అందరు చట్టాలను బాగా చదువుకుంటున్నారు. Person మీద summons జారీచేయాలి. అందుకు అవకాశాలు లేకపోతే ఇంట్లో ఉన్న adult member కు ఇవ్వవలసిఉంటుంది. లేకపోతే గ్రామ మునసబ్ కు ఇవ్వాలని ఉన్నది. ఇంతకు ముందు 100 సంవత్సరాలలో ఏ అన్యాయాలు జరుగక పోతే ఇక ముందు జరుగ కూడదని ఏమీలేదు. గ్రామ మునసబుకు ఇంట్లో

